

— శ్రీ రెడ్డి

ఈసంక్రాంతికి

: రచన :
డి. శంకర్

క్రొత్తల్లుడికి సమ్మతమయ్యే
గుర్రలుపెట్టే తాహతులేక
మంగతాయారు మాటల పోటుతో
వాపోతున్నాడొక
మధ్యవయస్కుడీ సంక్రాంతికి

కొడుకు పెండ్లాపుకున్నా
కోడెల బాధ తీరక
కాన్పైన పెళ్ళామ్యాయి కొడుక్కి
కానేకు మెళ్లోక దుగుతే
గుండెల్లో మూగమంట లేను
కున్నాడొక
పున్నయ్యీ సంక్రాంతికి

మగతా తూచీ మిగతా తేలక
డిగ్గాసలో మట్టిలో పి.కెడు
మట్టయ్యానని నిట్టూర్పుతో
నేల కరచుకున్నాడొక
పాలికాపీ సంక్రాంతికి

ఈడొచ్చిన పిల్ల యింట్లో పుంటే
ఏడ్చేడ్చీ ఏడుపురాక
పేడ గొబ్బెమ్మల ముందు బేంగా
కూలిపోయి కూర్చుండొక
మగదిక్కులేని సుబ్బమ్మ
సంక్రాంతికి

చలికి వణికే చంటోడికి
చిరుగులుపడ్డ చీర కప్పి
ఉడుక్కొరాని ఒకే చీర
మళ్ళీ చిరిగిందని నిళ్ళిచ్చి
సూదీదారంతో కిట్టుమంటుందొక
కూలీ మగువీ సంక్రాంతికి

మిరప తోటకు మందెయ్యాలనే
మిషతో యింట్లో వెలిశిని
వెలికిరానీకుండా వెలుగు
రాకముందే పొలానికెళ్ళి
అన్నానికికూడా రాలేదొక
సామాన్యుడీ సంక్రాంతికి

నిడుటి ఋణానికి వడ్డీకట్టి
మరుసటేటికి అసువ డుగుటకే
మొగం చెల్లక, నగంచచ్చిన
అభిమానంతో అడిగాడొకసామిని
నూటికయిదున్నరవడ్డీ నెలకని
రాస్తున్నాడొక రామయ్యీ
సంక్రాంతికి

సంక్రాంతి భోజనాలయి
నందులో విసరిన విస్తళ్ళకై
కుక్కలు, నందులు కుమ్ముకుంటూ
విందారగిస్తూపుంటే
వాటి మధ్యలో రెండు చేతులు
దూర్చిందొక పేద పిల్లీ సంక్రాంతికి

చిన్న కథ:

పాపం రామారావు!

— రచన: జె. ఎల్. నరసింహారావు

స్పీడ్ బస్సు ప్రయాణీకులతో కిట కిట లాడుతూ, నిండు గర్భిణీలాగ నెమ్మదిగా సాగింది. ఎల్. డి. సి. రామారావు బోర్డర్ ఇచ్చుకుని పేర్లాడుతూ, తన చుట్టూ వున్న వ్యక్తుల్ని సైకాలజిస్టులా చూశాడు. ఒక్కొక్కని ప్రతివ్యక్తి ముఖంలోను తన గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలన్న ఆత్రుత కనిపిస్తోంది.

పాపం రామారావు ప్రతి రోజూ యింతే. బస్సులోని ప్రయాణీకులు తమ ముఖాల్లో వ్యక్తీకరించే భావాలని చదువుతూ, తన సైకాలజీ లెక్చరర్ కాలేక పోయినందుకు కారణాలయిన ఆర్థిక అసమానత్వాన్ని, దేశములో పేదరికపోయిన రిజర్వేషన్ తత్వాన్ని, మనసారా తిట్టుకుంటాడు. ఐనా నెల మొదట్లో తను యింటికెళ్ళితే తన భార్య కనుల ముఖంలో వ్యక్తీకరించే భావాలను, నెలాఖరులో ముఖంలో వ్యక్తీకరించే భావాలను చదువుతూ అవకాశముంటే తనూ గొప్ప సైకాలజిస్టునయ్యే వాడినను కుని తాత్కాలికంగా తృప్తిపడతాడు రామారావు.

ఇంతలో బస్సు మలుపు తిరగటంతో వెనుకనున్న వ్యక్తి తూలి రామారావు పై ఎడ్డాడు. ఆ వ్యక్తి వినయంగా 'సారీ! అన్నా కూడా రామారావు జవాబివ్వలేదు. అత నప్పుడు యీ విశ్వంలో దేన్నీ గుర్తించే స్థితిలో లేడు. పాపకిష్టారం రోజంతా వొళ్ళు కాలిపోయే జ్వరంతో 'నాన్నా' అని కలవరిస్తూంటూంది. మందులు కొనాలంటే పది రూపాయలు కావాలి. అసలే నెలాఖరు.

ఎంత ప్రయత్నించినా అప్పుదొరకటం లేదు. అపుడు తన దేశానికి అప్పుపుట్టనప్పుడు అప్పనాల్ ఎల్. డి. సి. అయిన తనకి అప్పు దొరకక పోవటంలో ఆశ్చర్యం ఏమీ లేదను కున్నాడు రామారావు.

ఇంతలో బస్సు ఏదోస్టాపింగ్‌లో ఆగటం, రామారావు ప్రక్క సీటు కాళీకావటంజరిగింది. సీటుపై పడిన్న పదిరూపాయలనోటు అతన్ని వూరిస్తూ అతనిపాలిటి పెన్నిధిలాగ కనిపించింది కనుకనే 'ఏమండీ మీడబ్బు' అనిఅరవబోయిన రామారావు కంఠస్వరాన్ని అతని దారిద్ర్యస్థితి నొక్కివేసింది వెంటనే అతను ఆ పదిరూపాయల కాగితంపై కూర్చున్నాడు. డిటెక్టివ్ నవలల్లో తను చదివిన చోరనైపుణ్యాన్ని నెమరుకుతెచ్చుకుంటూ. ఎవరికంటా పడకుండా పదిరూపాయల కాగితం పాంటు జేబులోకి ఎక్కించాడు.

ఆ విధంగా పదిరూపాయల నోటుని సీటు మీద నుండి పాంటు జేబులోకి బదిలీ చేశాక రామారావు తలెత్తి బస్సులోని వారి వంక చూశాడు. అయితే సైకాలజిస్టులా మాత్రం కాదు. నేరస్థులకు సహజసిద్ధమైన గిల్టీ కాన్షస్‌తో భయం భయంగా చూశాడు.

బస్సు చాలా రద్దీగా వుండటంతో అతని ముఖంలోని గిల్టీకాన్షస్‌ని కనుక్కుందామనే సైకలాజికల్ ఎక్స్‌పెరిమెంటు ఎవరూ చెయ్యలేదు. రామారావు 'అమ్మయ్య' అని తేలిగ్గా నిట్టూర్చి తను దిగవలసిన స్టాపింగ్ కోసం ఎదురు చూడసాగాడు. బస్సు ఆగింది.

రామారావు బస్సు దిగి నడుస్తూ, రంగు వెలిసి నీరా మరకలతో మోడరన్ అర్టులా వున్న వట్టి జేబులోంచి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కాగితం తీసిచూశాడు. ఆ ప్రిస్క్రిప్షన్ పొడ్డున మందులకొట్లో చూపెడితే కొట్టు యజమాని మందులతో పాటు పదిరూపాయలనీ అ మందు వాడితే బస్సు త్వరగా ఇవ్వమంటుందనీ చెప్పాడు. తను పిగ్గుపడిన అపుడు యిమ్మంటే కొట్టు యజమాని తనవంక ఎంత హేయంగా చూశాడు! ఇప్పుడు తను ఉచయంలో లాగా ముఖం దిగ్గుబుచ్చుకొని వెళ్ళిపోడు. దర్జాగా పదిరూపాయల కాగితం చేతిలో పెడితే మందులు యిమ్మంటాడు.

ప్రాణాలతో యింటికెళ్లాలి లేదా ఏం? అన్న, పోలీసు కానిస్టేబిల్ అరుపు. కారుల హారన్ మ్రోత, స్కూలుకు బెల్ శబ్దం, విని వులిక్కి పడి చుట్టూ చూశాడు రామారావు. అంతసేపు తను ఆలా రహదారిని దికాడు పరిచి స్తంభించి పోనివందుకు నొచ్చుకుని పుట్‌పాత్‌పై నడవసాగాడు. ఎవరో జంట తమ వదేళ్ళ పాపతో నవ్వుతూ హుషారుగా కబుర్లు చెబుతూ అతని ప్రక్కనుండి వేగంగా దాటివెళ్ళారు. వారం తిరిగేసరికి అప్పుడు తమ బలితతో కలిసి తను, తన కమల యిలాగే షికారు వెళతారు. రామారావు వారి వంకే చూస్తూ పాంటుజేబులోని బస్సు టిక్కెట్టు తీసి నలిపి అవతల పారేశాడు. పది గజాల దూరంలో మందులు పాపతోర్డు ట్యూబ్‌లైట్ల కాంతిలో ప్రకాశవంతంగా మెరుస్తోంది. రామారావు నడక వేగం హెచ్చించాడు.

తను మందులతో యింటికి వెళ్ళగానే కమల తనని చూసి ఆనందగా నవ్వుతుంది. డాక్టర్ చెప్పినట్లుగా తమ ముద్దుల బలితికి తా మిద్దరూ శ్రద్ధగా మందులు యిస్తారు. వారం రోజులు గడిచేలోగా తను ఆఫీసుకుండి రాగానే తన చిన్ని బలిత 'నాన్నా అంటూ పరుగెత్తుకొస్తుంది' మధురమైన పూహల్లో తేలిపోతూ రామారావు మందులషాపుని సమీపించాడు, బయటనుండి లోపలికి చూశాడు. షాపులో ఎక్కువమంది జనంలేరు. ఇప్పుడే వెళితే త్వరగా తెమిలి రావచ్చు. గడపలు ఎక్కుతూ రామారావు తృప్తిగా పదిరూపాయలనోటు నొకసారి చూసుకుందామని చెయ్యి పెట్టి పాంటు జేబులోంచి తీశాడు.

నలిగిపోయిన బస్సుటికెట్టు "రామారావ్, నీ అదృష్టమింతేనోయ్! అని అర్థాన్ని వెక్కిరిస్తున్నట్లుగా తోచింది. బక్కచిక్కిన బలిత దీనమైన మూపులు, భారతదేశంలో ఎల్. డి. సి. అ ఆర్థిక దుస్థితిని తెలియజేసే కమల విట్టూర్పులు తన మనోనేత్రం ముందు మసగ్గా కనిపిస్తుండగా బాధగా తల పట్టుకొని మందులకొట్టు గడపలపై తలకిందుడ్డాడు. పాపం రామారావు!

నిరుద్యోగ సమస్య

(II వ పేజీ తరువాయి)

రాలుగా తాము అనుసరించుకున్న పెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల విధానాలను మార్చుకుంటుందా? లేదా? అని కాంగ్రెస్ పాలకులకు యువకులు అల్టిమేటమ్ యివ్వాలి. ఈ అల్టిమేటమ్‌ను ఆంధ్ర ముఖ్యమంత్రి, ఆయనకొ బాటు పాలకవర్గం గుర్తించుకుంటుందా? లేదా అన్నదే ప్రశ్న.

లేని పక్షంలో జాతీయోద్యమ కాలంలో యువవరం అసంతృప్తిని, కాలాని అపార్థం చేసుకొని, అపనిందలు ఆరోపణలు వేసిన వారికి చరిత్ర ఎట్టి జవాబు యిచ్చిందో అట్టి జవాబే యిప్పుడు పునరావృతం కావడం, కాంగ్రెస్ పాలకులు అసంపూర్తిగా విడిచిన జాతీయ విప్లవ పరిపూర్తి కేటి యువవరం పురోగమించడం తథ్యం!

(వర్షా వేదికకు ఇంకా నలుపురు యువకులు, రచయితలు తమవ్యాసాలను పంపారు. స్థలాభావం వలన వాటిని ప్రచురించలేక పోయాం. వారందరికీ మా కృతజ్ఞత.)

పలవుల సంక్రాంతి

పలవులగని
సంక్రాంతని
వచ్చిందని
కులికిందొక పూబంతి
వంటరివని
చెలిచలిని
కొంటెగరని
ఒకపక మందొక ఇంతి.
ముంగిట ముగ్గుల్ని
అమ్మాయి బుగ్గల్ని
రెండిట నిగ్గుల్ని
వింతగ చూశాడొక తెంపరి
తలపుల వెన్నెల
కరగనికల
జీవన మిలా
కావాలను కుందొక జత.

—"సూరి"

సంక్రాంతి శుభాకాంక్షలతో
బాక్సాఫీస్ చిత్రం 'రాము' డైరెక్టర్ శ్రీ ఎ.సి. త్రిలోక్ చందర్ దర్శకత్వంలో తయారైన మరొక గొప్ప చిత్రం!
రత్నశ్రీ ప్రొడక్షన్స్ సమర్పించు.....



ప్రేమ మనసులు
పూర్తి కలర్ సోషియల్
జి. సరోజాదేవి
యం. జి. ఆర్.
నాగేష్
T.R. రామచంద్రన్
నెల్లూరు కాంతారావు
ఆంధ్ర-సైజాములకు.
లక్ష్మీ ఫిలిమ్స్.
తూర్పుగోదావరిజిల్లామరుకొడార్లు
విశ్వాజ్యోతి పిక్చర్స్. రాజమండ్రి
రచన: ఆరిసెట్టి. M.A.
సంగీతం- M.S. విశ్వనాథమ్
దర్శకత్వం- A.C. త్రిలోక్ చందర్ M.A.
నిర్మాత
కె. సత్యనారాయణమూర్తి
LAKSHMI

సంక్రాంతి శుభాకాంక్షలర్పిస్తూ
ఉగాదికి మీదర్శనానికి వస్తున్నారు!
యన్. రంగారావు సమర్పించు శ్రీదేవి కంబైన్స్

భలే అబ్బాయిలు
దర్శకత్వం
పేకేటి శివరామ్ B.A
నిర్మాత
తోట సుబ్బారావు
డిస్ట్రిబ్యూటర్స్:
ఆంధ్ర: జోతీ పిక్చర్స్
నీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్
కైజాం: దివ్యదత్తా ఫిలిమ్
JOTHEE
STUDIO Kalha

విజయవంతముగా నడుచుచున్న చిత్రాలు
జగదతి పిక్చర్స్
అదృష్టవంతులు
పద్మశ్రీ నాగేశ్వరరావు జయలలిత జగ్గయ్య
నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్. B.Sc.,
దర్శకత్వం: వి. మధుసూదనరావు
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
బంగారుగాజులు
పద్మశ్రీ నాగేశ్వరరావు భారతి విజయనిర్మల
నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకత్వం: పి. యస్. రావు. B.A. (LITT)
అంజలీదేవి సమర్పించు చిన్ని బ్రదర్స్
కుంకుమ భరణి
అంజలీదేవి S.V. రంగారావు
రాజశ్రీ శోభన్‌బాబు కాంతారావు
నిర్మాత: చిన్నారావు B.E.,
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సునందిని పిక్చర్స్
భలే మొనగాడు
కృష్ణకుమారి కాంతారావు గీతాంజలి
నిర్మాత: పి. మల్లికార్జునరావు
దర్శకత్వం. బి. విఠలాచార్య
మహేజా ఫిలిమ్స్
వీరాంజనేయ
కౌంచన జి. నవలక్ష్మి అంజలి
S.V. రంగారావు కాంతారావు
నిర్మాత. సి. హెచ్. ప్రకాశరావు
దర్శకత్వం కే. కామేశ్వరరావు B.A,
అత్యం సోమేశ్వరరావు సమర్పించు
సూర్య చిత్రాలు
పెళ్ళిరోజు
జమున హరనాథ్ గీతాంజలి పద్మశోభం
నిర్మాతలు M.S. శ్రీధర్, K. నాగేశ్వరరావు
దర్శకత్వం: మాధవపురం
(కైజాంకు మాత్రం)
LAKSHMI

స్వప్నదయులైన ప్రేక్షకులకు ప్రదర్శకులకు నటీనటులకు నిర్మాతలకు మా సంక్రాంతి అభినందనలు



విడుదలకు సిద్ధంగానున్న చిత్రాలు
A.S.R. ఆంజనేయులు సమర్పించు
మాధవీ పిక్చర్స్ ప్రొడక్షన్స్
బందిపోటు దొంగలు
పద్మశ్రీ నాగేశ్వరరావు జమున S.V. రంగారావు
గుమ్మడి జగ్గయ్య కాంచన
నిర్మాతలు: జి. సుబ్బారావు జి. ఆర్. ప్రసాద్
దర్శకత్వం: కే. యస్. ప్రకాశరావు
పద్మశ్రీ పిక్చర్స్ సమర్పించు
A.V.M. వారి
ప్రేమమనసులు
జానకీదేవి నాగేష్ M.G.R. చంద్రన్
నిర్మాత: కె. సత్యనారాయణమూర్తి
దర్శకత్వం: A.C. త్రిలోక్ చందర్ M.A.
తయారవుతున్న చిత్రాలు
జోడిగజాలు కృష్ణ సమర్పించు
ఎం. వి. ఆర్. పిక్చర్స్ వారి
ముహూర్త బలం
జమున, విజయనిర్మల
కృష్ణ హరనాథ్ నాగభూషణం
నిర్మాతలు: వైవి. ఎస్. ఎస్. వి. ప్రసాదరావు
ఎం. వి. రమణరావు
దర్శకత్వం. ఎం. మల్లికార్జునరావు
పద్మిణి పిక్చర్స్
జగత్ కిలాడీలు
కృష్ణ S.V. రంగారావు గుమ్మడి
కాంతారావు విజయలలిత
నిర్మాతలు: మీనాక్షీ శేషారావు కే. రఘువ
దర్శకత్వం. బి. ఎస్. మూర్తి
చిత్రకళ్పన వారి
ప్రొడక్షన్ నం-1
నాగేశ్వరరావు & నాగేశ్వరరావు
రచన: రమణ దర్శకుడు. భాస్కర్
నిర్మాత ఎన్. ఎస్. మూర్తి
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
ప్రొడక్షన్ నం-3
పద్మశ్రీ నాగేశ్వరరావు మొ॥
నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి
జగపతి ఆర్ట్ పిక్చర్స్
దసరాబుల్లోడు
పద్మశ్రీ నాగేశ్వరరావు
నిర్మాత వి. రాజేంద్ర ప్రసాద్ B.Sc.
సునందిని పిక్చర్స్
ప్రొడక్షన్ నం-2
నిర్మాత: పి. మల్లికార్జునరావు
LAKSHMI

లక్ష్మీ ఫిలింస్ విజయవాడ, సికిందరాబాదు.